





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 31, మే, 2025





## ఎంపీడీవో గంట వరప్రసాద్
# సేవలు చిరస్మరణీయం

అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - రాగద్వేషాలకు తావివ్వలేదు.. రాజకీయాలకు అతీతంగా విధులు నిస్వార్థపరుడుగా నీతి గల పరిపాలన కొనసాగించి విధులు నిర్వహించారు. కష్టాలెన్నో ఎదుర్కొన్నాడు కన్నీటిని దిగ మింగారు.. ప్రజా పరిపాలనను పక్కదోవ పట్టించకుండా.. సిబ్బందితో ఇబ్బందులు లేకుండా నిర్వర్తించారు.. ఆయనే అశ్వాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా 2022 ఫిబ్రవరి 4 తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన గంట వరప్రసాద్ నేడు ఈ నెల 31న ఎంపీడీవో గంట వరప్రసాద్ పదవీ విరమణ పొందనున్నారు. ఈ మండలంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మండల అభివృద్ధిశాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు కొనియాడారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం పట్టణంలో ఘంటా నరసింహారావు మేరీ సుందరీ బాయ్ దంపతుల కుమారుడు వెంట వరప్రసాద్, తాను బాల్య దశలో తన ఉత్సాహం, ఒరవడిని గుర్తించిన తల్లిదండ్రులు మంచి విద్యావంతుడు మేధస్సు కలిగిన పుత్రుడు జన్మించాడని సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

2లో

పదవీ విరమణ పొందిన ఎంపీడీవో గంట వరప్రసాద్

రాగద్వేషాలకు తావివ్వలేదు... రాజకీయాలకు అతీతంగా విధులు








## అడవిని నరకటం
# దేశద్రోహం కంటే ఎక్కువ

వివరాలు 7 లో..

- పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి
  రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి
- కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

# ఘోర
## రోడ్డు ప్రమాదం

వైరాసూర్యమేజర్ న్యూస్ : వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జిపై ఐరన్ లోడు తో లారీ ఎదురుగా కారును డీసీఎం వ్యాన్ ను డీ కొట్టటంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి ఈ ప్రమాదంలో ఐరన్ లోడు లారీతో పాటు కార్ బ్రిడ్జి పైనుంచి కిందకు పల్టీ కొట్టాయి తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్నా కారు డీసీఎం వ్యాన్ ను ఖమ్మం వైపు నుంచి తల్లాడ వైపు వెళ్తున్న ఐరన్ లోడ్ తో వెళ్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టడంతో కారుతోపాటు లారీ బ్రిడ్జి పైనుంచి పల్టీ కొట్టాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తోపాటు కారులో ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

2లో

బ్రిడ్జి పై నుండి వైరా నదిలో పడిన కారు బతికి బయటపడిన ఒకే కుటుంబ సభ్యులు



## రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా
# నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





7లో

- ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీ లో కూలర్లు ఏర్పాటు
- పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

# జనజీవన స్రవంతిలోకి రండి

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్న్యూస్)- అడవిబాటపట్టి... అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలోకి రావాలని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.

హేమచంద్రాపురంలోని జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ చేయూతలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల వల్ల ఆదివాసీల ఆలోచనా విధానాలు మారుతున్నాయన్నారు.

2లో

- భవిష్యత్తుకు భరోసా ఇస్తాం
- 17 మంది మావోయిస్టులు లొంగుబాటు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



# ఎంపీడీవో గంట వరప్రసాద్ సేవలు చిరస్మరణీయం

మొదటి పేజీ తరువాయి





ఆ తల్లిదండ్రుల సంతోషాన్ని కలగా మిగిల్చుకున్న ప్రాథమిక విద్య నుండి విద్య పట్ల ఒక్కో చూపించి ప్రాథమిక విద్యను భీమవరంలో ఉమా సోమేశ్వరి మున్సిపల్ పాఠశాలలో మెట్రిక్యులేషన్ భీమవరం లూథరన్ హై స్కూల్లో, స్నాత్ విద్యను కోటికలపూడి గోవిందరాజ్ లూథర్ ఇన్ కాలేజీలో విద్యను కొనసాగిస్తూ రాజమహేంద్రంలో రాత్రి పాఠశాలలో చదువుకుంటూ.. న్యాయ శాస్త్రం పూర్తిచేసి, అనంతరం ఆంధ్ర విశ్వ విద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో పట్టా పొంది పలువురి అధికారుల మన్ననలను పొందారు.

### చదువుల్లో టాప్... ఉద్యోగంలో సెట్...

గంట వరప్రసాద్ వివిధ కళాశాలలో విద్యను అభ్యసించిన అనంతరం16-4-2007లో ఏప్రిల్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షల్లో ప్రతిభనుదై మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న ఖమ్మం జిల్లా వాజేడు మండల అభివృద్ధి అధికారిగా నియమితులయ్యారు.అనంతరం వర రామచంద్రాపురం, పెనుబల్లి, వరంగల్, సూర్యాపేట, జిల్లాల్లోమద్దునూరు, నాగారం మండలాల్లో ఉద్యోగం బాధ్యతలు నిర్వహిస్తున్న చివరిసారిగా 2022లో ఏప్రిల్ 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వహించి ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు.

### మూడేళ్లలో ఆయన సేవలు మరువలేనివి...

అశ్వాపురం మండలం ఎంపీడీవో బాధ్యతలు చేపట్టి నుండి ఈ మండలంలో 24 పంచాయితీల్లో సుమారు 70 గ్రామాల్లో పూర్తి ఏజెన్సీ ప్రాంతాలు కావడం, ప్రతి మారుమూల గ్రామాల్లో త్రాగునీరు, అంతర్గత రహదారుల విషయంలో నిరంతరం ప్రజా సమస్యల పట్ల బాధ్యతను నిర్వర్తించడంలో వరప్రసాద్ కు ఎవరు సాటి లేరని చెప్పవచ్చు. అశ్వాపురం మండలం గోదావరి పరివాహక ప్రాంతం కావడంతో వర్షాకాలంలో గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలను ఆనాటి ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు, మండల పరిషత్ సిబ్బందితో మండల ప్రజలకు ఇటువంటి ప్రాణ నష్టం, సామాజికంగా, ఆర్థికంగా ఎటువంటి నష్టం జరగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడంలో తన సిబ్బందితో రాత్రింబవళ్లు శ్రమించే వారికి నిరంతరం సేవలందించడంలో కంకణ బద్ధుడుగా పేరు తెచ్చుకున్నారు మన ఎంపిడిఓ వరప్రసాద్.

### అవినీతికి ఆమడ దూరం..

### నిజాయితీకి మరో పేరు ఎంపీడీవో వరప్రసాద్...

ఆయన మాటల్లో చిరునవ్వు, మృదు స్వభావి, ఈ మండలంలో ఇలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా, కష్టాలెన్ని ఎదురైనా కన్నీరుని దిగమింగుకొని, ప్రజా సమస్యల పట్ల నిరంతరం అధ్యయనం చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి, అవినీతికి ఆమన దూరం ఉంటూ, నీతి నిజాయితీ, ఉన్నప్పుడు మనిషికి దేవుడు ఇచ్చిన ఒక వరం ఉద్యోగం ఉంది. ప్రభుత్వం ఇచ్చిన జీత భత్యాలతోనే తన జీవితాన్ని కొనసాగించాలని ఆయన ఎన్నో సందర్భాల్లో పలికేవారు. అధికారిగా బాధ్యత నిర్వహించేటప్పుడు అక్రమార్కులకు తలొగ్గకుండా విధులు నిర్వహించడమే తన ఆశయంగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఎల్లప్పుడూ ప్రజల వారధిగా మన మండలానికి సేవలు అందించిన గంట వరప్రసాద్ పదవీ విరమణ పొందే సందర్భంగా మండల పరిషత్, ఎంపీ ఓ ముత్యాలరావు, యుడిసి పద్మావతి, సిబ్బంది రాఘవయ్య, లక్ష్మీకాంతం, రెవెన్యూ, వెలుగు, పలు శాఖ అధికారులు అధికారులు, రాజకీయ నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు వారికి ఇది మా హార్దిక శుభాకాంక్షలు అందుకోవాల్సిన అవసరముంది.

# ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి



కారులో ప్రయాణిస్తున్న మరో మహిళ తోపాటు ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారిని అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘోర ప్రమాదంలో ప్రమాదం నుంచి గాయాలతో బయటపడటంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు ప్రమాదం కారణంగా ప్రధాన రహదారిపై గంట పాటు వాహనాలు నిలిచిపోయాయి.

# జనజీవన స్రవంతిలోకి రండి

మొదటి పేజీ తరువాయి



చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా, దంతెవాడ జిల్లాలకు చెందిన 17 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. వీరిలో ఆరుగురు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు ఏసీఎం క్యాడర్ సభ్యులు, నలుగురు మావోయిస్టు పార్టీ సభ్యులు, 11 మంది మిలిషియా సభ్యులు ఉన్నారని ఆయన అన్నారు. లొంగిపోయిన వారికి ఒక్కొక్కరికి రూ 25 వేల చొప్పున రూ 4.25 లక్షలు తక్షణ రివార్డు కింద అందించారు.ఈ ఏడాది ఇప్పటి వరకు మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పని చేసిన 282 మంది లొంగిపోయినట్లు వివరించారు. ప్రస్తుతం మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉందని, ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళ సభ్యులకు సహకరించవద్దని సూచించారు. మావోయిస్టులకు చెందిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో గానీ, జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలియచేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు చేస్తున్న కృషి ఫలితంగానే ఈ ఏడాది అధిక సంఖ్యలో మావోయిస్టు పార్టీ దళసభ్యులు, సానుభూతిపరులు లొంగుబాట పడుతున్నారని స్పష్టం చేశారు.లొంగిపోయిన వారికి చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ సహకారంతో అవసరమైన దీర్ఘకాలిక పునరావాస చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మావోయిస్టు అజ్ఞాతదళాలు తెలంగాణ ప్రాంతంలో సంచరించినట్లయితే ఏ ఒక్క దళసభ్యుడు కూడా పోలీసుశాఖ తీసుకునే చట్టపరమైన చర్యల నుండి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) జి.నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,141 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ప్రీతా, 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రవిశర్మ, ఎస్పీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ ఆపరేషన్స్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి











### ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ విమలక్క

**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతమొందించాలని లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని, ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండలపై సిట్టింగ్ జడ్జి చే విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ విమలక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వం సీజ్ ఫైర్ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం,ఆల్ ఇండియా కేత్ మద్దూర్ కిసాన్ సభ, రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తదానంతరం మండల తాసిల్దార్ కు మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో విమలక్క ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధ్య భారతంలోని అడవుల్లో గల విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలైన ఆదని, అంబానీలకు కట్టబెట్టడం కోసం ఆదివాసీలను అడవుల్లోనుంచి తరిమి వేయడానికి ఆపరేషన్ కగార్ పేరా మానవ హణనానికి పూనుకుంటుందని అన్నారు.సిపిఐ మావోయిస్టులను 2026 మార్చ్ 31 వరకు తుది ముట్టిస్తామని కేంద్రమంత్రి అమిత్ షా రాజ్యాంగ విరుద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నాడని అన్నారు. స్వచ్ఛందంగా కాల్పుల విరమణను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను స్వాగతించకుండా వేలాది సైనిక బలగాలను అడవుల్లో పంపి మావోయిస్టు నాయకులతో పాటు అమాయక ఆదివాసులను దజన్ల సంఖ్యలో కాల్చి చంపుతూ ఎన్కౌంటర్లుగా చిత్రీకరిస్తున్నారన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎన్కౌంటర్లలో కాల్చి చంపిన తర్వాత కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించకుండా ప్రభుత్వమే దహనం చేయడం అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈనెల 21న నారాయణపూర్ జిల్లా మాడ్ గుట్టల వద్ద అప్రజాస్వామికంగా సిపిఐ మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 26 మంది ఆదివాసులను ఎన్కౌంటర్ పేరుతో క్రూరంగా కాల్చి చంపి వేశారని అని ఆరోపించారు. నంబాల కేశవరావు మృతి పై, ఆపరేషన్ కగార్ పేరున 2024 నుండి ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని ప్రజాసంఘాల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) జాతీయ నాయకులు ప్రసాదన్న, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఉక్క నాయక్, రైతు కూలీ సంఘం నాయకులు నాగిరెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు వెల్లూరు సదా నందం, తుడుం దెబ్బ నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, టీపీఎఫ్ నాయకులు కందకట్ల సురేందర్, రైతు సంఘము నాయకులు సోమన్న,బి ఎస్.పి నాయకులు బొమ్మెర రాంబాబు,ఆదివాసి సంఘం నాయకులు వి.చంద్రయ్య, మోకాళ్ళ సమ్మయ్య, రైతు కూలీ సంఘం నాయకులు మండల యుగంధర్,పల్ల యాదగిరి, అరెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి తుమ్మలని కలిసిన ఎమ్మెల్యే జారే

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆది నారాయణ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే మంత్రి తుమ్మల దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఇతర మంత్రులతో మాట్లాడి నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని



సమస్యలను పరిష్కరిస్తానని జారే ఆదినారాయణకి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగ ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# సమిష్టి కృషితో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం




**ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర కృషి**

**త్రాగునీరు, విద్యుత్, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**రూ.3.58కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు**

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సహాకారం, సమిష్టి కృషితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం విద్యానగర్, వెంకటేశ్వర కాలనీ, రామాంజనేయ కాలనీ, ఎన్ కె నగర్, నంద తండా గ్రామపంచాయతీల పరిధిలో రూ. 3.58కోట్ల ఈజీఎస్, సబ్ ప్లాన్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సవ సభల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజావసరాలను గుర్తించి నిధుల మంజూరుకు కృషి జరుగుతోందని ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించామని, కనీస అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీలు వంటి వాటికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు చేరవేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి అధికారులతోపాటు, ప్రజలు దృష్టి సారించాలని, నాణ్యతతో పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శుభాషిణి, ఎమ్మార్వో కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సత్యనారాయణ, నాగేందర్, రాయల వెంకటేశ్వర్లు, రవి, నర్సింహారావు, గుప్తా, వసంత, శ్రీనివాసరెడ్డి, రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయకులు పొలమూరి శ్రీను, జక్రయ్య, భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు, రాంజీ, పౌల్, శ్రీనివాసరెడ్డి, బిక్కసాని నాగేశ్వరావు, నాని, అజయ్, బషీర్, యాకూబి, రతన్, వేదాద్రి, యాంద్ర మహేష్, నగేష్, జమలయ్య, కృష్ణయ్య, రాజేష్, వీరు, కొండా ప్రసాద్, సూరమ్మ, కిట్టు, పిడుగు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాల పంపిణి చేసిన ఎమ్మెల్యే కూనంనేని



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం కార్యాలయంలో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పచ్చిరొట్ట విత్తనాల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా రైతులకు పచ్చి రొట్ట విత్తనాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు మంచి పంటలు సాగు చేయాలని, రైతు బాగుంటేనే దేశం బాగుంటదని, ప్రభుత్వం 50% సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలు ఇస్తూందని ఈ అవకాశంను వినియోగించుకోవాలన్నారు. అనంతరం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడతూ రైతులు పచ్చి రొట్ట విత్తనాల వాడకం వలన భూమిలో సారం పెరిగి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఎరువుల వాడకం తగ్గుతుందని పచ్చిరొట్ట విత్తనాలను 50% సబ్సిడి పై 30 కేజిల బస్తాను రూ. 2137.50 లకు సొసైటి కార్యలయం ఇవ్వటం జరుగుతుందని, పచ్చిరొట్ట విత్తనాలు కావాలసిన రైతులు తప్పని సరిగా ఏఈఓ వద్ద కూపన్ తీసుకొని, ఆధార్ కార్డు జిరాక్స్, పొలం కు సంబందించిన జిరాక్స్ లు తీసుకొని రావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ యు నర్సింహరావు, జిల్లా సెక్రటరి షాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి మండల వ్యవసాయ అధికారి రాకెష్, చుంచుపల్లి మండల వ్యవసాయ అధికారిణి రాజేశ్వరి, సుజాతనగర్ మండల వ్యవసాయ అధికారిణి నర్మధ, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్ పొటు వెంకటేశ్వర రావు, ఏఈఓ లు మమత, నవ్య,లత ఏఎంసి మాజీ చైర్మన భూక్య రాంబాబు,చుంచుపల్లి వాసిరెడ్డి మురళి, రైతులు యల్లావుల పాపారావు, ధర్మ రాజుల శ్రీహరి, చంద్రరెడ్డి, గోపాల రెడ్డి, కిలారు నర్సింహరావు, గుళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ తదితర రైతులు పాల్గోన్నారు.

# యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు





**ఆయుష్ వైద్యులు రాజేందర్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్) –** యోగ మాస ఉత్సవాలలో భాగంలో జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఆయుష్ వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుష్ డాక్టర్ రాజేందర్ యోగ పై పలు సూచనలు చేసారు. ప్రస్తుత పరిస్థితిలో అనేకమంది ప్రజలు రక్తపోటు, మధుమేహం(బీపీ,షుగర్), కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో పాటు మానసిక ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మనిషి శారీరక శ్రమతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటితో పోల్చితే గతంలో ప్రజలకు శారీరక శ్రమ ఉండేదని వివిధ పనులతో శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండేవారని, నాడు తినే ఆహారం జొన్నలు, రాగులు, సజ్జలు, వరి తినడంతో సంపూర్ణ ఆరోగ్యంతా ఉండేవారని పేర్కొన్నారు. నేడు ఆహారపు అలవాట్లలో అనేక మార్పులు వచ్చాయని ఫాస్ట్ ఫుడ్స్ తినడంతో చిన్న వయసులోనే ఊవకాయం, కంటి చూపు మందగించడం, గుండెజబ్బులు రావడం,కిడ్నీలు దెబ్బతినడం వంటి వ్యాధులు సర్వసాధారణమైయ్యాయని తెలిపారు. ప్రజలకు నిద్రలేమి సమస్య ముఖ్యంగా వెంటాడుతోందని,నిద్ర లేమితో పలు రకాల వ్యాధులకు గురౌతున్నారని పేర్కొన్నారు. సంపూర్ణ ఆరోగ్యం పొందడం కొరకు ప్రతిరోజు యోగ ఆసనాలు, ధ్యానం చెయ్యడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా శారీరిక, మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెంపొంది సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు యోగ దోహదపడుతుందన్నారు. త్వరలో జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవానికి ప్రజలను సమాయత్తం చేసేందుకు ఆయుష్ ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహిస్తూ ప్రజలకు యోగపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ యోగ టీచర్ ప్రమీల, మార్నింగ్ వాకర్స్ వేల్పుల బోసు,పెండ్యాల నరేష్, చెరుకుపల్లి నవీన్, నరేష్ చౌదరి, బసవయ్య, రజనీకాంత్, కోటయ్య, వెంకట్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** మండలకేంద్రంలోని సవిత్రులు ఫెర్టిలైజర్స్ షాప్‌ను వ్యవసాయ, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కే చెంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డీలర్లకు విత్తనాలు ప్రభుత్వంతో దృవీకరించబడిన సంస్థలను నుండి తీసుకువచ్చి రైతులకు విక్రయించాలని సూచించారు. మండలంలో వరి సాగు అధికంగా ఉంటుంది కాబట్టి మొలక శాతం నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే రైతులకు ఇవ్వాలని, విత్తనాలు రైతులకు ఇచ్చే సమయంలో కంపల్సరిగా బిల్లు ఇవ్వాలన్నారు. రైతులు కూడా బిల్లులు పంట కాలం అయిపోయే వరకు భద్రపరచుకొని ఉండాలని తెలిపారు. అదేవిధంగా మండలంలోని రైతులకు విత్తనాలు అమ్మ చూపిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు గాని పోలీసు వారికీ సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొంది లైసెన్స్ కలిగిన డీలర్ల వరద రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలనీ తెలిపారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి:– కెచ్చెల రంగారెడ్డి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** వానాకాలం సాగుకు సన్నద్ధం అవుతున్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఎఐయుఎఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి ప్రభాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంల వారు మాట్లాడుతూ ఈ ఏడాది వానాకాలం సాగు సీజన్‌కు వర్షాలు సకాలంలో పడతాయని నిపుణులు చెబుతుండగా రైతులు ఆనందంగా సాగుకు సిద్ధమౌతున్నారని అన్నారు. గత నష్టాలు, కన్నీళ్ళు దిగమింగుకొని పనులు మొదలు పెడుతున్న క్రమంలో ప్రభుత్వాలు రైతులకు సహకరించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టే ప్రయత్నంలో రైతులను, వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నాయని అన్నారు. రైతుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిగొప్పలు చెబుతున్నా వారికి అంత సహకారం లేకపోవడం, రైతు వ్యతిరేక విధానాలతోనే సాగు సంక్షోభం, రైతుకు నష్టాలు తలెత్తుతున్నాయని అన్నారు. కావున ప్రభుత్వాలు రైతులకు సకాలంలో రుణాలు, ఉచితంగా ఎరువులు, పనిముట్లు, విత్తనాలు సరఫరా చేయాలని లేని ఎడల రైతాంగం తరపున ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు.

# పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిఎం షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిఎం కార్యలయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన వి. రాజేందర్ వారి సతీమణిని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు పుష్పగుచ్చాన్నిచ్చి శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ వి.రాజేందర్ కంపెనీ లో దాదాపు 32 సంవత్సరాల సుదీర్ఘంగా విధులను పూర్తి చేసుకొని మంచి నడవడికతో,అంకిత భావంతో పని చేసి ఈనెల 31వ తేది పదవీ విరమణ పొందుచున్నారని వారి శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, జిఎం ఆఫీసు ఏఐటియూసి ఫిట్ సెక్రెటరీ కే. సౌజన్య, ఐఎన్‌టియూసి ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటి మాదన్ మోహన్, ఐటి మేనేజర్ కే. శేష శ్రీ, సీనియర్ పిఓ మజ్జి మురళీ, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, అధికారులు సుబ్రహ్మణ్యం, సిహెచ్.మౌనిక, శ్రీనివాస్, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు శుక్రవారం అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటక్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు,నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం పర్యటించారు. దీనిలో భాగంగా చలమప్పగూడెం అనారోగ్యంతో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు బండారు కొర్రాజులు ని వారి స్వగృహంలో పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సున్నం వెంకటేష్ మెచ్చు కీర్తన ని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం సహాయం అందిస్తానన్నారు. అదేగ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కారం రాధ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పిల్లలకు చదువుతో పాటు క్రీడలు అవసరం

## ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్

### ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత బాల బాలికలకు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తేదీ మే 29వరకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్,బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు, కరాటే, డ్రాయింగ్ తదితర పోటీలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి, సృజనాత్మ కు,శారీరక ధృడత్వానికి క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇందుకై సింగరేణి సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. నేర్చుకున్న క్రీడలను ఎప్పుడు ఆడుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న పిల్లలకు సర్టిఫికెట్లతో పాటు స్పోర్ట్స్ ఏకరూప దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబర రావు, సీనియర్ పిఓ అండ్ స్పోర్ట్స్ మేనేజర్ టి.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎంసి.పోస్ నెట్, శిక్షకులు, బాల,బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఉపాధి హామీ పనిముట్లు కూలీలకు పంపిణీ : ఎమ్మెల్యే





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కొప్పురాయి గ్రామపంచాయతీ పరిధిలోగల రాజారామ్ తండా , బోడు గ్రామ సమీపంలో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పనిముట్లను శుక్రవారం పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో కూలీల పరిస్థితిని పరిశీలించి,ఉపాధి శ్రామికులకు రాజారామ్ తండా లో 100 బాస్కెట్లు (బోచ్చలు), 60 గడ్డపారలు , బోడు గ్రామపంచాయతీ లోపనిచేస్తున్న ఉపాధి శ్రామికులకు 100 బాస్కె ట్లు,60 గడ్డపారలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ ,ఉపాది హామీ పథకం పేదలకు మంచి వరమని ,పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి శ్రామికుడు 307/- రూపాయలు పనినీ కచ్చితంగా, కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు.మండలంలో బోరు బావి




ఉన్న ప్రతి రైతు ,కచ్చితంగా విధిగా ఫారం పాండ్ పనులు వారి భూముల్లో నిర్మించుకోవాలని, ఆర్థికంగా వారి జీవితాలు పురోగతి చెందాలని ఆకాంక్షించారు. ఆసక్తిగల రైతులు వారి భూములలో మునగ సాగు, పండ్ల తోటల పెంపకం ,వేప పిల్లల పెంపకం ,పశువులకు, మేకలకు షెడ్లు, ఉపాధి హామీ నుంచి ఇస్తున్నందున ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రైతులను, కూలీలను కోరారు. ప్రతి శ్రామికుడు ఇన్సూరెన్స్ పథకాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంటల నిర్మాణాలు, రోడ్లకు ఇరువైపులా, కార్యాలయము ఆవరణలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం ఇన్చార్జి తహసిల్దార్ పి ముత్తయ్య ,ఎపీఓ కాళంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శులు. సంజీవ్, లక్ష్మణ్ ,సాంకేతిక సహాయకులు ఈశ్వర్, చంద్యల్ ,సురేష్, క్షేత్ర సహాయకులు తులసి రామ్, భద్రం, పూర్ణ చందర్, వెంకయ్య, నరేష్, లకన్, భద్రయ్య , మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, రైతులు, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# రైతులకు జనుము, జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె





అశ్వారావుపేట, సూర్య, (మేజర్న్యూస్)- స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీతో జనుము, జీలుగు విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు భూసారం పెంచి వారి పెట్టుబడి ఖర్చులు తగ్గి లాభదాయకమైన వ్యవసాయానికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం



రైతులకు అన్ని రంగాల్లో తోడ్పాటును అందిస్తోందని నాయకులు అధికారులు కూడా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే విశాల సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో నాణ్యమైన వరి విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. అవసరమున్న అర్హులైన రైతులు సమీప సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు. నకిలీ విత్తనాలతో మోసపోకుండా జాగ్రత్త వహించాలని, అధికారులు కూడా నకిలీ విత్తనాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో గల పేరాయిగూడెం గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అదనపు భవనాల పనులను పరిశీలించారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని పలువురిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీవీకే 5 గని సమస్యలను పరిష్కరించాలి

## గని మేనేజర్కు వినతిపత్రం అందజేసిన ఐఎన్ టీయూసి నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గనిలో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకునేందుకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసి పిట్ కమిటీ నాయకులు గనిలోకి దిగి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుకున్నారు.ఈ మేరకు సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేసారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ మాట్లాడుతూ రెక్సిన్ క్యాప్సుల్స్తో వేసే బోల్ట్స్ ను డ్రిల్లింగ్ మెషిన్ తో కాకుండా బోల్టర్ మెషిన్ తో వేయించాలని, ఒకవేళ డ్రిల్లింగ్ మెషిన్తో వేయించి నట్లు ఐతే కార్మికులకు పనిభారాన్ని తగ్గించాలన్నారు. సీఎం డిస్ట్రిక్ట్లో పని చేసే కార్మికులకు అందుబాటులో డ్రింకింగ్ వాటర్ పాయింట్ ను ఏర్పాటు చేయాలన్నారు.మ్యాన్ రైడింగ్ కు సంబందించి వీల్స్ కు వాడే లైనర్స్ ను సరిపడ తెప్పించాలని, మ్యాన్ రైడింగ్ సిబ్బందికి ప్లే డే సౌకర్యం కల్పించాలన్నారు. 10డిప్ 112లెవెల్ లో వున్న స్విచ్



లపై వాటర్ పడకుండా తగిన ఏర్పాటు చేయాలని గని మేనేజర్ ను కోరినట్లు తెలిపారు. సమస్యల పై మేనేజర్ వెంటనే స్పందించి వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సకినాల సమ్మయ్య, చిలక. రాజయ్య, వల్లాల సంబమూర్తి, కొమ్ము సాంబయ్య, బాలు, సంపత్, శ్రీనివాస్, కుమ్మరి రాజేష్, బాలాజీ, శంకర్, శేషగిరి, రామకృష్ణ, వినోద్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు బ్లాక్ చేసి అమ్మితే కఠిన చర్యలు తప్పవు- సీఐ తిరుపతిరెడ్డి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే30)లైసెన్సు పొందిన విత్తన కంపెనీల విత్తనాలను మాత్రమే కొనాలని సిఐ తిరుపతిరెడ్డి రైతులకు సూచించారు. ఎవరు వచ్చి మా కంపెనీ చాలా మంచిదని చెప్పి మోసం చేసి రసీదులు లేకుండా అమ్మకాలు చేస్తే మాకు తెలియజేయండి అని వారు రైతులకి చెప్పారు.షాప్ యజమానులు జాగ్రత్తగా ఆలోచించి మంచి కంపెనీ వెళుతున్న తీసుకోవాలని వాటిని రైతులకు ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని ఆయన వారికి సూచించారు.కంపెనీ విత్తనాలంటూ వాటిని బ్లాక్ లో విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి హెచ్చరించారు .శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో సింగరేణి మండలంలోని విత్తన డీలర్లు,షాపు యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీఐ మాట్లాడుతూ షాపులో విక్రయాలు చేస్తున్న విత్తనాలకు సంబంధించి అన్ని ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విత్తనాలను ఎంఆర్పీ ధరకు మించి అమ్మకాలు సాగించవద్దన్నారు. గ్రామాల్లో అనాధికారిక అమ్మకాల సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలని కోరారు.నిషేధిత బీటీ-3 విత్తనాలు అమ్మకాలు



చేయవద్దని వాటితో పర్యావరణంతోపాటు మానవ మనుగఢకు ముప్పు ఉంటుందన్నారు.గ్లటకోసెట్ కలుపు మందు అమ్మకాలుచేయవద్దని, అమ్మకాలు చేసిన వారిపై,దానిని వినియోగించిన రైతులపై కూడా కేసులు పెట్టటం జరుగుతుందని హెచ్చరించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగమందులు అందించాలని సూచించారు .ఈకార్యక్రమంలో ఎస్సై ఎన్.రాజారాం,ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఏవో వాణి, ఎస్సై నాగరాజు**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



నకిలీ విత్తనాలు విక్రయించే షాపు యజమానులపై, సరఫరా చేసే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఎస్సై నాగరాజు అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలకేంద్రంలోని విత్తనాల షాపులను టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును, ఆ ప్యాకెట్లను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా బీటీ 3 విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పార్టీ - ఎమ్మెల్యే మట్టా దంపతులు

**- నూతన కమ్యూనిటీ హల్ కు శంకుస్థాపన చేసిన ి ఎమ్మెల్యే మట్ట...**

**- కొమ్మేపల్లి కాలనీ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన... ఎమ్మెల్యే మట్టా దంపతులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

:సత్తుపల్లి పట్టణం కొమ్మేపల్లి కాలనీ లో శుక్రవారం కాలనీ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించిన. అనంతరం కొమ్మేపల్లి కాలనీ వాసుల కోసం సత్తుపల్లి సింగరేణి వారి ఆధ్వర్యంలో సుమారు 70 లక్షలు రూపాయలు తో నూతన కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా కాలనీవాసులతో ఎమ్మెల్యే మట్టా దంపతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శం అని కాంగ్రెస్ పార్టీ జెండా ఈ రాష్ట్ర %శీ% లో మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి ఇంటి పై ఎగరాలి అని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజలు పార్టీ, పేద ప్రజలప్రభుత్వం.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర%శీ%



మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు.ఎప్పటినుంచో కొమ్మేపల్లి కాలనీ ప్రజలు సమస్యలు పడుతున్నది తెలుసుకొని స్వయంగా కాలనీ సమస్యలు పరిశీలించి సత్తుపల్లి సింగరేణి పీ వో తో సమస్య గురించి మాట్లాడి వాటిని త్వరగా పరిష్కరించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి సింగరేణి పీ ఓ, సత్తుపల్లి ఏ ఎమ్ సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సింగరేణి ఉద్యోగులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణం మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా మరియు సత్తుపల్లి పట్టణం మరియు సత్తుపల్లి మండలం మరియు కొమ్మేపల్లి కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు...

# వెయ్యి రూపాయలు ప్రీమియం పాలసీ తీసుకోండి 20,00,000 ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పొందండి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** శుక్రవారం




టిజిబి పిఎస్ఆర్ రోడ్ బ్రాంచ్ నందు ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండా గ్రామానికి చెందిన ఖాతాదారుడు ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ 1000 రూపాయల ప్రీమియంతో పాలసీ తీసుకోవడం జరిగింది, ఖాతాదారుడు గత నెలలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది, అందుకుగాను ఖాతాదారుని భార్య అయిన బానోతు పార్వతికి 20 లక్షల రూపాయల చెక్కును టీజీబి ఖమ్మం రీజినల్ మేనేజర్. ఈ విజయ్ కుమార్ నామినీకి అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి బాలాజీ, నోడల్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ కుదూస్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ బిడియం జి వెంకటరావు, ఏ వినోద్, అసిస్టెంట్ మేనేజర్ సాయికుమార్, అశోక్ కుమార్ బ్రాంచ్ సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలి..

**-లక్ష్మీ వెంకటనాథ ఆగ్రో ఏజెన్సీస్ నూతన విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన సయ్యద్ సాదిక్ అలి..**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్**



:రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ...లక్ష్మీ వెంకటనాథ ఆగ్రో ఏజెన్సీస్ విక్రయ సంస్థ పేరు ప్రఖ్యాతులు పొందాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు.. శుక్రవారం మహబూబా బాద్ జిల్లా డోర్నకల్ మండలం కేంద్రంలో నూతన లక్ష్మీ వెంకటనాథ ఆగ్రో ఏజెన్సీస్ క్రిమిసంహారక విక్రయ కేంద్రాన్ని సయ్యద్ సాదిక్ అలి ప్రారంభించారు..రైతులకు నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన క్రిమిసంహారక మందులను అందుబాటులో ఉంచి రైతులకు సరసమైన ధరలలో అందించి ప్రస్తుత పోటీ ప్రపంచంలో.. వ్యవసాయ విత్తన విక్రయ దారులు... రైతుల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు...ఈ సందర్భంగా విక్రయ కేంద్ర అధినేత అజ్మీర నాగేశ్వరరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో షాపు యాజమాన్యం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు..

# పలు గ్రామాల్లో విత్తన షాపులను తనిఖీ చేసిన టాస్క్ పోర్స్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే30)మండలంలో పలు గ్రామాలలోని విత్తన షాపులను టాస్క్ పోర్స్ టీమ్ శుక్రవారం తనిఖీ చేసింది. కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం ,ఏవో బీ.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్‌ఫోర్స్ విత్తనషాపులను క్షుణంగా తనిఖీలు చేశారు దుకాణాలలో విత్తనాల స్టాక్, అమ్మకాలు, కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేసారు.అనుమతి లేని విత్తనాలను దుకాణాలలో ఉంచటం,అమ్మకాలు చేయటం చేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణాల వద్దనే విత్తనాలు అమ్మకాలు చేయాలని, గ్రామాలలో విత్తన ప్యాకెట్లు నిల్వ చేసి అమ్మకాలు సాగించవద్దన్నారు.ప్రతి అమ్మకానికి తప్పని సరిగా బిల్లు ఇవ్వాలన్నారు.ఎరువులు విత్తనాల షాపు వాళ్లు ఇప్పటికే ఒక ప్రముఖ కంపెనీ విత్తనాన్ని రైతులకు బ్లాక్ చేసి అమ్ముతున్నట్టు సమాచారం. ఒకే కంపెనీ విత్తనాన్ని ఉన్న రేటు కంటే ఎక్కువ అమ్మాలని ఆ కంపెనీ విత్తనాల్ని రైతులు కొనడానికి ఇష్టపడుతున్నారని బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నట్లు సమాచారం. రైతులు ఎవరు కూడా ఇలాంటి మాటలకు మోసపోయి అలాంటి విత్తనాలు కొని నష్టపోవద్దని పరిశీలకులు సూచిస్తున్నారు.విత్తనాలు స్టాక్‌ను బోర్డుపై సూచించాలని ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



శుక్రవారం పాలేరు నియోజక ´వర్గం ,కూసుమంచి మండలం, సోనియా నగర్ వాస్తవ్యులు సీనియర్ కాం గ్రెస్ నాయకులు వడిత్యా. హోము నాయక్ & బుజ్జి కుమారుడు అనిల్ కుమార్ & స్రవంతి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కూసుమంచి లోని వారి స్వగృహం సోనియా నగర్ నందు పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండా లని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ.కిరణ్ కూసుమంచి మండల నాయకులు వడిత్యా.సామా, వడిత్య.శ్రీను(ట్యాంక్), షేక్.మీరా భాయి,వెంకట్రాం, సేవ్యా, నాగిరెడ్డి.రంగా రెడ్డి,కొక్కిరేణి.రవి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల సాకారం...

### – ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను శుక్రవారం అందుకున్నారు. పెనుబల్లి మండలం వియం బంజరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రేవంత్ సర్కార్ మంజూరు చేసిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పట్టాలను పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే లీడర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయక ులు మట్టా దయానంద్ విజయకుమార్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. పేదవాడికి సొంత ఇంటి కలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వ ంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని లబ్ధిదారులు అనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోటి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య కమల, గోగినేని రమేష్, భూక్య ప్రసాద్, వంగ విజయకుమారీ, భూక్య పుల్లయ్య, వంగ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శిరీష పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

### – మధిర టౌన్ సి ఐ దోమల రమేష్

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



ఫర్టిలైజర్ షాపుల డీలర్లు నకిలీ విత్తనాలను, ఎరువులను విక్ర యిస్తే చర్యలు తప్పవని మధిర టౌన్ సిఐ దోమల రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కె. సాయి దీక్షిత్ తో కలిసి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని పత్తి వి త్తనాలు ఎవరూ విక్రయించినా అలాంటి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ రైతు తాము తీసుకునే విత్తనాలకు ఎరువులకు సంబంధించి తప్పనిసరిగా ఆ షాపునకు సంబంధించి రసీదు పొందాలని సూచించారు.రసీదులు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని అవసరం అయినప్పుడు అది ఆధారంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు.నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని,వర్షాకాలం సమీపిస్తున తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపిక లో జాగ్రత్త వహించాలని వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవదని గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టిరైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### –నకిలీ విత్తనాలు విక్రయించే విత్తన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి,–సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుయర్రాబాబు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**





నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక వైరా శు క్రవారం నాడు మండల ముఖ్య నాయకుల సమావేశం రేమల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎర్రబాబు పాల్గొని మాట్లా డుతూ. వ్యవసాయం పనులుఈ సంవత్సరం తొలకరి వర్షాలు రుతుపవ నాలు ముందుగా వస్తున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ సీజన్ ను ముందుగా ప్రారంభించి ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేయుటకు సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు.నకిలీ విత్తనాల విక్రయదారులు అక్రమార్కులు అదునుగా తీసుకొని వివిధ రకాల కొత్త కంపెనీల పేర్లతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో ఆశతో ఎక్కువ దిగుబడి వస్తాయని చెప్పి మోసగాళ్లు చెప్పే మాటలు విని నకిలీ విత్తనాలు కొని తీవ్రంగా ప్రతి సంవత్సరం నష్టపోతు న్నారన్నారు. ముందస్తుగా నకిలీ విత్తనాల పేర్లతోటి మార్కెట్లో బహిరంగ నకిలీ విత్తనాలు అమ్ముతున్న విక్రయదారులను అరికట్టడంలో సంబం ధిత శాఖ అధికారులు విఫలమయ్యారన్నారు. నకిలీ విత్తనాల అమ్మకం దారులపై గతంలో అరకొర కేసులు పెట్టి చేతులు దులిపేసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.నకిలీ విత్తనాల విక్రయదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకి నిరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు.

ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ విస్తృతంగా మార్కెట్లో దొరికేటటువంటి నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని యర్రాబాబు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గారపాటి అశోక్ ఆదూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరం జరిమానా తోపాటు జైలు జీవితం

### –డివైఎఫ్ఐ జండా ఊపి ప్రచార యాత్రను ప్రారంభించిన
### –మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి., –డివైఎఫ్ఐ నూతన దిమ్మె ఆవిష్కరణ.
### –డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**





యువత చదువుని నిర్లక్ష్యం చేస్తూ డ్రగ్స్ కు ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకుంటూ భావి భవిష్యత్తును కోల్పోతున్నారని గంజాయి మాదకద్రవ్యాలు వాడటం తయారు చేయటం కొనటం అమ్మటం చట్టరీత్యా నేరమని జరిమానాలతో పాటు జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి సూచించారు. చెడు వ్యసనాలు వద్దు – పోరాటాలే ముద్దు అంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తారీకు నుండి జూన్ 10 వరకు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభోపన్యాసం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాలు నందు శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ ప్రచార యాత్రను జడ్జి ప్రశాంతి డివైఎఫ్ఐ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన డివైఎఫ్ఐ నూతన దిమ్మెను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి ప్రశాంతి మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన కొంతమంది యువత పట్టుబడి చిన్న వయసులో కోర్టుకు వస్తున్నారని ఒక్కసారి వారికి శిక్ష పడితే వారి జీవితాలు నాశనం చేసుకుంటూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారని అన్నారు. డ్రగ్స్ తదితర వాటిని అరికట్టడం కోసం ఎన్నో చట్టాలు వస్తున్నా యువత చెడు దారిలో పయనిస్తూ చెడిపోతున్నారని అన్నారు. 2004లో ఇటు వంటివి వేల కేసులు వచ్చాయని వందల కోట్ల రూపాయలు జరిమానాలు విధించాల్సి వచ్చింది అన్నారు. మాదక ద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని వారిని వాటి నుండి రక్షించడం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువ చైతన్య సైకిల్ యాత్ర ద్వారా జిల్లా యావత్తు ప్రచారం చేయటం మంచి ప్రోగ్రామ్ అని సైకిల్ యాత్ర ద్వారా యువత ను చైతన్య పరుస్తూ నష్ట నివారణ కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందించవలసిన పని అని కితాబు నిచ్చారు.ఆన్ లైన్ గేమ్స్ క్రికెట్ బెట్టింగులు యాప్స్ వలన ఆగమైపోతున్నారని సెలబ్రిటీలు యాడ్స్ ఇవ్వటం యువత వాటికి ఆకర్షితులై నష్టపోతున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల పైన కేసులు నమోదు అవుతున్నాయని జైలు జీవిత%శీ% అనుభవిస్తున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడితే పది సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు జైలు జీవితం తప్పదని అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువత దురాలవాట్లకు బానిసలై వాళ్ళు ఏం చేస్తున్నారో వాళ్లకు తెలియటం లేదని వాళ్ళు కోరుకుంది దక్కకపోతే రక్తసంబంధీకుల పైన తిరగబడుతూ అఘా త్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. డ్రగ్స్ అనేది యువత ఫ్యాషన్ గా భావిస్తున్నారని చదువుకోటానికి జ్ఞాపకాశక్తి ఉండటం కోసం డ్రగ్స్ వాడుతున్నారని వీటివలన వారి బ్రతుకులతో పాటు కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోతుందని గ్రహించలేక పోతున్నారని తెలిపారు. ఈ ప్రచార యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరిస్తే కొంతమంది అయినా మారటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఆర్ రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ కోసం డి వై ఎఫ్ ఐ యూత్ చేపట్టిన యువ చైతన్య సైకిల్ ప్రచార యాత్ర చాలా మంచి కార్యక్రమం అన్నారు. డ్రగ్స్ కు బానిసలై యువత దొంగతనాలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటున్నారని వారి కలలను నిరాశ పరుస్తున్నారని బిడ్డలు చెడు వ్యసనాలకు బానిసలైపోయారని, పరిస్థితులను తట్టుకోలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1914 నవంబర్ లో వచ్చిందన్నారు. విదేశాల నుండి వచ్చిన సంస్కృతిని యువత ఆచరిస్తున్నారని మంచి చదువులు చదువుకొని వారి జీవితాలకు బంగారు బాట వేసుకోవాల్సిన యువత ఈ మహమ్మారి డ్రగ్స్ కు అలవాటై చెడిపోతున్నారని అన్నారు. చదువుకొని ఉద్యోగాల వైపు కాకుండా వేరే వేరే మార్గాల వైపు పయనిస్తున్నారని నేడు ప్రారంభింపబడిన యువ చైతన్య సైకిల్ యాత్ర జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి యువత ఆలోచన విధానాల మార్పు కోసం చేసే ప్రయత్నం చాలా మంచిదని హర్షించదగినదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్,స్థానిక ఎస్సై రమేష్, మండల వైద్యాధికారి ప్రశాంత్, లాయర్ అసోసియేషన్ నాయకులు దిరిశాల జగన్మోహన్ రావు, గంధం శ్రీనివాసరావు, సతీష్, బీవీకే చైర్మన్ శ్రీనివాసరావు, విశ్రాంతి ఉద్యోగుల కార్యదర్శి కళ్యాణ%శీ% నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు, దివ్వెల వీరయ్య, యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దివ్వెల వీర ఆంజనేయులు, రామిశెట్టి సురేష్,తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ..

**-పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి......**

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి -పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**







**ఖమ్మం, సూర్య బ్యూరో మే -30:**
అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ త్రవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు. ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్యాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టు కు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ డి. భీమా నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## కనకగిరి గుట్టలో సఫారి ట్రెక్కింగ్ చేసిన మంత్రి తుమ్మల

**-వివ్ పాయింట్ వద్ద కనకగిరి గుట్టల అందాలను వీక్షించిన తుమ్మల...**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు వద్ద జరు గుతున్న ఏకో టూరిజం పనులను మంత్రి తుమ్మల పరిశీ లించారు.. టూరిజంకు పక్క రాష్ట్రాల నుండి టూరిస్టు లు వచ్చేలా అభివృద్ధి చేయ్యాలని పలు సూచనలు చేడారు.. అనంతరం కనకగిరి గుట్టల్లో సఫారి ట్రెక్కింగ్ నిర్వహించి వివ్ పాయింట్ వద్దకు చేరుకొని కనకగిరి గుట్టలు అందాలను వీక్షించారు...కాకతీయుల కాలం నాటి నిర్మించినఆలయంలోవీరభద్రుని దర్శించుకొని పూజలు నిర్వహించారు...


## డాక్యుమెంట్స్ కాగితాలు పోయినవి

నీలం.వెంకటేశ్వర్లు S/O నీలం. రామయ్య బనిగండ్లపాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా గంపలగూడెం లో గల మా నాన్నగారి యొక్క ఫ్లాట్ వివరాలు ల్యాండ్ సర్వే నెంబర్. **167/18/28/7/87.** విస్తీర్ణం4 **96** చ.గజాలు **22/05/2025** న మా నివాసమైన బనిగండ్లపాడు నుండి ఎర్రుపాలెం తాశీల్దార్ కార్యాలయానికి బైక్ పై వెళ్తున్నప్పుడు మా ఫ్లాట్ డాక్యుమెంట్స్ జారిపోయాయి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబర్ ను సంప్రదించండి. సెల్ నెంబర్ **9908705969**


# రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీ లో కూలర్లు ఏర్పాటు**

**-పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సూర్య బ్యూరో మే -30:**
జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీ లలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు.

వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే సహించబోము..

-విద్యార్థుల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త...
- అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయాలి
-విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నేత.. పామర్తి అంకినీడు ప్రసాద్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మేదర బస్తీలో నిర్వహిస్తున్న పాఠశాలకు విద్యాశాఖ తరఫున ఎలాంటి అనుమతులు లేవని అందులో చదివే విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా గమనించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని మేదర బస్తీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పాఠశాలలకు కొన్ని కారణాల వల్ల అకస్మాత్తుగా ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందని అందులో చదువుతున్న విద్యార్థుల దుస్థితిని గమనించి మానవ దృక్పథంతో తాను నిర్మించుకున్న భవనాన్ని ఆ పాఠశాల యాజమాన్యానికి అద్దెగా ఇచ్చానని అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని స్కూల్ యాజమాన్యానికి తాను నిర్మించుకున్న భవనాన్ని అద్దెగా ఇచ్చినప్పటికీ అద్దె చెల్లింపులో కాలయాపన చేయటమే కాకుండా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. బకాయిలు ఉన్న తన భవనానికి సంబంధించిన అద్దెను అడిగే క్రమంలో తనపై ఎలా కేసులు పెడతారని ఆరోపించారు. పాఠశాల నిర్వహణ తీరుపై అనుమానాలు కలిగిన తాను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత విద్యాశాఖ అధికారిని అడిగితే ఆ భవనంలో నిర్వహిస్తున్న ఆ పాఠశాలకు ఎలాంటి అనుమతి లేవని అధికారులే స్వయంగా చెప్పడాన్ని తాను జీనించుకోలేనని తెలిపారు. ఇప్పటికైనా మేదర బస్తి లో నిర్వహిస్తున్న అనుమతి లేని పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రులు తక్షణమే మేల్కొని అనుమతి లేని పాఠశాలలో చేర్పవద్దని ప్రాధేయపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు బీసీ బీసీ సంఘం జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సోమేశ్వర గౌడ్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, నాయకులు శంకర్ ప్రభాస్ గూడా విజయ్ పొదిల సర్వే తోటమంగా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలకు ఆంక్షలు విధించొద్దు

-లబ్ధిదారులకు పథకాలు వర్తింపచేయ్యాలి
-బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి కాంక్షలు విధించకుండా త్వరగా అమలు చెయ్యాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం కాలయాపన చేసే విధంగా ఉన్నాయని ఏద్దేవా చేసారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్న కాంగ్రెస్ పార్టీ పెద్దల ప్రకటనలకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు స్థల పరిమితి విధించడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిరాశతో ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే బిల్లులు చెల్లించమని ప్రకటించడం దురదృష్టకరమన్నారు .అరగుంట నిబంధనను ఎత్తివేసి ప్రజలు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని కోరారు.అర్హులైన లబ్ధిదారులందరికీ పథకం వర్తింపచేయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహనిర్మాణ బిల్లులను అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం అధికారం చేపట్టగానే చెల్లించిందని గుర్తు చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో గందరగోళం నెలకొందని, సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు దశల వారీగా ఉంటుందనే ప్రచారం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాలు అందించాలని లకావత్ గిరిబాబు డిమాండ్ చేసారు.

# మండల వ్యవసాయ అధికారులు , టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మిక తనకి





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : టాస్క్ ఫోర్స్ టీమ్ మండల వ్యవసాయ అధికారి జె ఉమా నగేష్, ఖమ్మం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వై వెంకటేశ్వర్లు ఖమ్మం రూరల్ తో పాటు కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు బి సరిత మండలంలోని తల్లంపాడు గ్రామంలో విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా పలు విత్తన దుకాణాల్లో తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిస్ వివరాలు, బిల్ బుక్స్ మరియు ప్రిన్సిపుల్స్ సర్టిఫికెట్ పరిశీలించడం జరిగింది. రైతులందరూ కూడా విత్తనాలు కొనేముందు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని కోరడం జరిగింది, ప్రభుత్వం చే ధృవీకరించబడిన కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మకాలు చేపట్టాలని షాప్ యజమానులకు సూచించడం జరిగినది మరియు తగిన వర్షపాతం నమోదైన తర్వాతనే విత్తనాలు వేయగలరని సూచించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో డీలర్లు రైతులు పాల్గొన్నారు.

## మోదుగు ఆశీర్వాదం పార్థివదేహానికి వేల్పుల నరసింహారావు నివాళి

-తెలంగాణ ఉద్యమ స్మృతులను గుర్తుచేసుకున్న వేల్పుల



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు,సీనియర్ నాయకుడు మోదుగు ఆశీర్వాదం గురువారం సాయంత్రం మరణించారు. ఆశీర్వాదం మరణించిన సమాచారం తెలిసిన తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు దిగ్భ్రాంతికి లోనయ్యారు.ఖమ్మం జిల్లా,తల్లాడ మండలం పినపాక గ్రామంలోని మోదుగు ఆశీర్వాదం నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆశీర్వాదం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో తాము చేసిన కార్యక్రమాలు, జరిగిన సంఘటనలను నరసింహారావు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి తెలంగాణ ఉద్యమకారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారులు కన్నెగంటి హుస్సేన్, తేలపుట్ల వెంకటేశ్వర్లు, ఎక్కిరాల ప్రసాద్, మోదుగు కిరణ్, రవి, కనకపుడి రాంప్రసాద్ తదితరులు ఆశీర్వాద మృతికి సంతాపం తెలిపారు.

## 12 మంది మైనర్ డ్రైవర్లకు జరిమానా విధించిన న్యాయస్థానం: ట్రాఫిక్ ఏసీపీ




ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ వాహనాలు నడిపిన 12 మంది మైనర్లకు ఒక్కొక్కరికి రెండు వందల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.ఇటీవల నగ రంలో వాహనాల తనిఖీలు నిర్వహిం చగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా గౌరవ శ్రీమతి బి. రజిని (మొదటి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (Juvenile justice board ) న్యాయమూర్తి గారు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుబడితే శిక్షలు తప్పవని సూచించారు.

## వందరోజుల పాలన పై అవగాహన సదస్సు ఏదులపురం మున్సిపాలిటీ



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులపురం మున్సిపాలిటీ వంద రోజుల ప్రణాళిక పై అవగాహన సదస్సు ఈరోజు ఉదయం 10:30కు గౌరవ మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు అవగాహన సదస్సు నిర్వహించబడును కావున మున్సిపల్ అనుబంధం శాఖ ఉద్యోగులు మరియు పాత్రికేయులు సకాలంలో హాజరై అట్టి సదస్సులో విజయవంతం చేయగలరని కోరనైనది ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలు అందరూ వచ్చి సమస్యలు చెప్పుకోవాల్సిందిగా కోరుతున్నాము.

# అడవులను నరకడం దేశద్రోహం కంటే ఎక్కువ - మంత్రి తుమ్మల

**-ఆహ్లాదకరమైన ప్రకృతి సోయగం**

**పులిగుండాల - ఎమ్మెల్యే రాగమయి**

**- పులి గుండాల అటవీ ప్రాంతంలో తుమ్మల పర్యటన**

**- అడవులను కాపాడి భవిష్యత్తు తరాలకి అందిద్దాం**

**-పులి గుండాల ప్రాజెక్టు స్థానిక ప్రజలకు జీవనాధారం**

**- అడవిని నరికితే కఠిన చర్యలు**

**- ఏకో టూరిజం తో ఉపాధి అవకాశాలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**







అడివిని నరకడం దేశ ద్రోహం కంటే ఎక్కువని ప్రకృతిని సమతుల్యం చేసే అరణ్యాలు కాపాడుకోవాలని ప్రకృతి సోయాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని అడవులను ప్రేమించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పెనుబల్లి మండల ంలోని పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. టూరిజం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సును సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఫారెస్ట్ అధికారులు ఫోటో ఎగ్జిబిషన్ లో పులి గుండాల ప్రాజెక్టు చరిత్రను మంత్రి తుమ్మలకు ఫారెస్ట్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామలకు నీటి ఎద్దడి ఉండేదని పులి గుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ తవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వాళ్ళని తెలిపారు. పులిగుండాల ప్రాజెక్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని అన్నారు.పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడివిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని గుర్తు చేశారు. అడవిని నరకొద్దని నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఏకో టూరిజంగా వికారాబాద్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. గుండాల కనిగిరి కొండలకు అనుకుని సుమారు 30 వేల హెక్టార్ల అడవి ప్రాంతం ఉందని అన్నారు. ఈ ప్రాంతం ఏకో టూరిజంగా అభివృద్ధి చెందుతే యువతకు ఉపాధి కల్పనలు కలుగుతుందని అన్నారు. టూరిజంతో దేశాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. పులి గుండాల ప్రాజెక్టు కు అటవీ విహార యాత్రకు పక్క రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏకో టూరిజంగా అభివృద్ధి చెందెలా రూపకల్పన చేయాలని సూచిం చారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన పర్యాటకులు నేరుగా వెళ్తారని అక్కడ బస చేసి భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించు కోవచ్చు అని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవులను నరికారని తెలిస్తే ఫారెస్ట్ అధికారులు బాధ్యత వహించాలని మంత్రి తుమ్మల హెచ్చారించారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ... పులిగుండాల అటవీ ప్రాంతం ఆహ్లాదకరమైన ప్రకృతి సోయగంమని పర్యాటకులు విక్షించే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పర్యాటకులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.

ఈ ప్రాంతంలో రోడ్ల సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. అనంతరం మంత్రి తుమ్మల చంద్రుగొండ మండలంలోని పల్లెల బాయి గుట్ట అటవీ ప్రాంతాన్ని పరిశీలకు తుమ్మల కాన్వాయి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, డి ఎఫ్ ఓ, అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**-జూన్ 2 తేదీ నుండి దరఖాస్తులు ప్రారంభం.**

**-16 వ తేదీ వరకు గడువు**

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ ద్వారా నిర్వహించబడుచున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకమునకు సంబంధించి 2025-26 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ (రెసిడెన్షియల్) స్కీం క్రింద 5వ తరగతిలో (131) సీట్లు, నాన్ రెసిడెన్షియల్ (డే స్కాలర్స్) స్కీము నందు 1వ తరగతిలో (128) సీట్లకుగాను ప్రవేశం పొందుటకు ఖమ్మం జిల్లాలోని షెడ్యూల్డు కులముల విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

**దరఖాస్తు చేసుకొను విద్యార్థిని విద్యార్థులకు కావలసిన అర్హతలు :**

1) కుటుంబములో ఒక విద్యార్థి / విద్యార్థినికి మాత్రమే ఈ పథకము క్రింద అర్హులు. 2) విద్యార్థి తల్లిదండ్రులు డిగ్రీ కాని, అంతకు మించి విద్యార్హతలు ఉన్న ఎడల దరఖాస్తుకు అనర్హులు. 3) 50 శాతం సీట్లు వ్యవసాయ కూలీల పిల్లలు, మరియు మొదటి తరముగా విద్యను అభ్యసించనున్న పిల్లలకు కేటాయించడం జరిగింది. మిగిలిన 50 శాతం సీట్లు అనాథలకు 20 శాతం, జోగిని పిల్లలకు 15 శాతం, బాండెడ్ లేబర్ పిల్లలకు 15 శాతం రిజర్వేషన్ కలదు. 4) తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి రూ. 1,50,000/- మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన వారికి రూ. 2,00,000 మించరాదు. 5) ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే అర్హులు. 6) నాల్గవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశమునకు అర్హులు. 7) 1వ తరగతిలో చేరు విద్యార్థిని విద్యార్థులు ది. 01-06-2019 నుండి ది. 31-05-2020 మధ్య జన్మించి ఉండాలి. (5 సంవత్సరాల నుండి 6 సంవత్సరములలోపు ఉండవలెను)

**దరఖాస్తుతో జత చేయవలసిన ధృవపత్రములు (జిరాక్సు కాపీలు)**

1) నాల్గవ తరగతి నందు ఉత్తీర్ణత పొందిన మార్కుల జాబితా (5వ తరగతిలో ప్రవేశము కోరువారు), 2) పుట్టిన తేది ధృవీకరణ పత్రము (1వ తరగతిలో ప్రవేశము కోరువారు) 3) రేషన్ కార్డు / ఆధార్ కార్డు జిరాక్సు కాపీ), 4) మీ-సేవ ద్వారా జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (లేటెస్ట్), నివాస ధృవీకరణ పత్రము. ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు 02-06-2025 నుండి ది. 16-06-2025 తేదీలోపు దరఖాస్తు ఫారంలను ఖమ్మంలోని షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుల వారి కార్యాలయము (ఐ.డి.ఒ.సి. యస్-34 నూతన కలెక్టరేట్, వెంకటాయపాలెం) నందు పొందవచ్చునని పూర్తిచేసిన దరఖాస్తు ఫారంలు 16-06-2025 తేదీ సాయంత్రం 5 గంటలలోపు అన్ని ధృవీకరణ పత్రాలతో అందజేయాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం యస్.సి. కేటగిరి-(1) ఉపకులాల వారికి 1 శాతం, యస్.సి, కేటగిరి-(2) ఉపకులాల వారికి 9 శాతం, యస్.సి. కేటగిరి -(3) ఉపకులాల వారికి 5 శాతం రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించడం కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

# బిజెపి కార్యకర్తల జోలికొస్తే సహించం!

**- మండలంలో మట్టి దందా అరికట్టాలి!**

**-గిరిజన మో ర్ఛ రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శీను నాయక్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంటే ప్రశ్నించే గొంతులపై దాడులు చేస్తున్నారు. అధికార పార్టీ కార్యకర్తలు మరియు లీడర్లు అనవసర విషయాల్లో మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శీను నాయక్ హెచ్చరించారు. మండలంలో అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని అటవీ సంపదను మరియు గుట్ట భూమిని కాపాడలని ఎమ్మార్వో సుధాకర్ కు వినతి పత్రం జాలే శ్రీను యాదవ్ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీకి చెందిన మద్దులపల్లి జెసిబి ఓనర్ లక్ష్మీనారాయణ ఎమ్మార్వో కు అక్రమ మట్టి రవాణా పై వినతిపత్రం ఇవ్వడానికి నువ్వు ఎవరని శ్రీను యాదవ్ పై దాడి చేశారు. మద్దవన్యప్రాణాలను రక్షించండి పచ్చదనం పకృతి వృక్షాన్ని కాపాడాలని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీకి చెందిన జెసిబి లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులపై దాడి చేయడం హేయమైన చర్యాని అని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శీను నాయక్ అన్నారు. జిల్లా రాష్ట్ర నాయకులు పోలూరు రామచంద్రయ్య భాగం రంగారావు మండల అధ్యక్షుడు జరుపుల రామారావు జాలె శీను పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇకపై మా కార్యకర్తల జోలికొస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

# సిస్టర్ అల్వే కవితకు అభినందన సభ

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 30 :**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మర్సకట్ల జోజి (లేటు) మేరమ్మ దంపతులకు జన్మించిన చిరంజీవి సిస్టర్ అల్వే (కవిత) కు గ్రామ ప్రజలు యేసు దివ్య కారుణ్య దేవాలయంలో శుక్రవారం సిస్టర్ అయిన సందర్భంగా పెద్దకొరుకొండి విచారణ గురువులు జోజి బాబు ఆధ్వర్యంలో వివిధ మండలాల విచారణ గురువులు సిస్టర్లు భక్తి ప్రార్ధనల నడుమ సిస్టర్ అల్వే కవిత కు శాలువాలతో ఘన సన్మానం చేశారు అనంతరం కవిత మాట్లాడుతూ నేను సిస్టర్ అగుటకు ప్రధానంగా నా కుటుంబ సభ్యులు అలాగే విచారణ గురువులు మా పీఠాధిపతులు అందరకు కూడా పేరు పేరునా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అంతే కాకుండా సిస్టర్ కవిత తన తల్లి అయినటువంటి మేరమ్మకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కవిత కు శాలువాలతో అంగరంగ వైభవంగా సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద కోరుకోండి విచారణ గురువులు ఫాదర్ జ్యోజి బాబు వివిధ మండలాల లో గల గ్రామాల విచారణ గురువులు జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల.

# మంగళ్ తండాలో గుండెపోటుతో యువ రైతు మృతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే30) మండలంలోని మంగళ్ తండా గ్రామానికి చెందిన వ్యక్తి గుండెపోటుతో యువ రైతు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం మంగళితండాలో శుక్రవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళితండాకు చెందిన పిల్లల మగ్రి వెంకటేష్(35)శుక్రవారం ఉదయం గ్రామస్తులతో వ్యవసాయంపై చర్చించిన వెంకటేశ్ చాతిలో నొప్పి వస్తుందని, కడుపులో గ్యాస్ వల్ల ఇలా వస్తుందని ఇంటికి వెళ్ళి మంచంపై పడుకున్నాడు. పడుకున్న వెంకటేశ్ ఎంతకి లేవక పోవటంతో భార్య ఉమ తట్టి లేపే ప్రయత్నం చేసింది. వెంకటేష్ నుండి ఎలాంటి స్పందన లేక పోవటంతో కుటుంబ సభ్యులకు తెలిపి ఆసుపత్రికి తీసుకవెళ్లే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. మృతునికి భార్య ఉమా, ఇద్దరు కుమార్తెలు కీర్తన, అనదిత, ఒక కుమారుడు నిశాంత్ ఉన్నా%ు%స్త్ర. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆదర్శరైతుకు పేరుతెచ్చుకున్న వెంకటేశ్ మృతితో గ్రామంలో విషాధచ్ఛాయలు నెలకొన్నాయి.

# మున్సిపాలిటీ కమిషనర్ గా సంపత్ కుమార్

**కల్లూరు,మే30(సూర్య న్యూస్)**



మండల ప్రజల అభ్యర్ధన మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా మునిసిపాలిటీ గా ప్రకటించడంలో ముఖ్య భూమిక పోషించి మున్సిపాలిటీగా ప్రకటించారు. మున్సిపాలిటీగా ఏర్పడిన కల్లూరు కు మధిర మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న అరిగెల సంపత్ కుమార్ ఇన్చార్జి మున్సిపాలిటీ కమిషనర్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా కల్లూరు స్పెషల్ ఆఫీసర్ గా సిహెచ్ శ్రీకాంత్, పట్టణ అభివృద్ధి అధికారిగా వెలిసెల శ్రీనివాస్ ఇన్చార్జి బాధితులను చేపట్టారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి బాధ్యతలు చేపట్టిన అధికారులకు ఈవో నాగేశ్వరరావు, సెక్రటరీలు పుష్పగుచ్ఛంతో స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. శుక్రవారం నుంచి మున్సిపాలిటీగా మార్పుతో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే రెవిన్యూ డివిజనగా కొనసాగుతున్న కల్లూరు మున్సిపాలిటీ కావడంతో అభివృద్ధిలో కల్లూరు రూపురేఖలు మారనున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, ఎలక్ట్రీషన్స్ యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్ లను సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తెడ్డు రమేష్, ఎలక్ట్రీషన్స్ యూనియన్ అధ్యక్షుడిగా ముత్యాల గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారిద్దరిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, రిటైర్డ్ పోలీస్ అధికారి కేదాసు నర్సయ్య,ప్రలపనేని నాగయ్యల ఆధ్వర్యాన 4,5,6 డివిజన్లకు చెందిన మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.రమేష్,గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్నాటి సోమయ్య, కొలనుపాక యుగంధర్,ప్రముఖ న్యాయవాది మూరగుండ్ల శ్రీధర్,గోగం సురేష్,ద్రాక్షపల్లి రాంచందర్, బొగ్గారపు మల్లేష్ రావు, ముత్యాల శ్రీకాంత్,మహేష్ తదితర ప్రముఖులు శాలువాలతో సన్మానించారు.ఆ తర్వాత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీని శాలువాతో సత్కరించారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ పులిపాటి జన్మదిన వేడుకలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలుగు రాష్ట్రాలలో వినూత్న ఆలోచనలు, ప్రజల పట్ల మమకారం, నిస్వార్థమైన సేవలతో పేరుపొందిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఈసారి అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రజా హితాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సామాజిక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తూ, నిరంతర ప్రజాసేవలో తలమునకలుగా ఉన్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, రాజకీయ వర్గాల్లోనూ, సామాజిక కార్యకర్తల్లోనూ అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్నారు.మొన్నటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాల్లో మార్పులు వచ్చినా, ఆయన్ను ఆదరించే తత్వం మారలేదు. అందరి మిత్రుడిగా, అజాతశత్రువుగా, మానవతావాదిగా ఆయన గుర్తింపు పొందారు.ఈ జన్మదిన మహోత్సవానికి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయనతోపాటు ప్రముఖులు కొండబాల కోటేశ్వరరావు, చిన్నికృష్ణారావు, పసుమర్తి చంద్రరావు, నిరంజన్ రెడ్డి, కాటం రమేష్, శ్రీనివాసరావు, దీపక్ చౌదరి, ఎం.ఇ. రావు, దోకుపర్తి సుబ్బారావు, అడ్వకేట్ శ్రీనివాస రావు, ఖదీర్,



పద్మజా రెడ్డి, మండడపు శ్రీనివాస రావు, ఖాసీం షేక్, కొత్త వెంకటేశ్వర రావు, కౌన్సిలర్ రామ్మోహన్, వజినేపల్లి శ్రీనివాస రావు, తట్టి నెహ్రూ గౌడ్, మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, పాల్వంచ రామారావు తదితరులు ఈ వేడుకకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.అతిథులంతా డాక్టర్ పులిపాటి సేవలను కొనియాడుతూ, ఆయన ఆరోగ్యం, ఆయుష్షు మరింత వృద్ధిం చాలంటూ కోరుకున్నారు. వేడుక అనంతరం ఆయన అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు, శుభాకాంక్షల వర్షం కురిసింది.

# బాలు శిరీష దంపతుల 9వ వివాహోత్సవ వేడుకలు



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 30**

: మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ దంపతులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు ప్రధాన అనుచరులు జొన్నలగడ్డ బాలరాజు శిరీష దంపతుల తొమ్మిదవ వివాహోత్సవ వేడుకలను తాళ్లూరు వెంకటాపురం గ్రామం తన నివాస గృహంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు వారి వివాహోత్సవ వేడుకలకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు పెద్దకోరుకొండి విచారణ గురువులతో పాటు వివిధ విచారణ గురువులు బాలు శిరీష దంపతుల వివాహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై వారికి శాలువాలు కప్పి వారి వివాహోత్సవ సందర్భంగా భారీ కేకును కట్ చేశారు అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తోటకూర వివిధ విచారణ గురువులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బాలు తండ్రి అయినటువంటి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాద్ కు బాలు స్వీటు ను తినిపించారు ఈ కార్యక్రమంలో తోటకూర శేషగిరిరావు పపెద్దకోరుకొండి విచారణ గురువులు వారితో పాటు వివిధ విచారణ గురువులు గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువుబజార్ వెడల్పుకు మార్కింగ్

**సూర్య ప్రతినిధి ఖమ్మం 30 మే 2025**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని చెరువు బజార్ రోడ్డును 60 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు చర్యలు ప్రారంభమ య్యాయి. నగరంలోని వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, నగరపాలక సంస్థ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తక్కువ చేసే దిశగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది ఈ మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు శుక్రవారం రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి మార్కింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రోడ్ విస్తరణ పనుల ద్వారా వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానుండగా, ట్రాఫిక్ సమస్యలు భారీగా తగ్గే అవకాశం ఉంది. .నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలతో ఖమ్మం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి

# తన బిడ్డకి జరిగిన ప్రమాదం ఏ బిడ్డకు జరగకూడదు

## –తాటిపూడి యువకులకు 150 హెల్మెట్ లు పంచిన మహేష్ తల్లిదండ్రులు

**వైరాసూర్యామేజర్ న్యూస్ః–**




ఈనెల 20న రోడ్డు ప్రమాదంలో మరణించిన దుగ్గిరాల మహేష్ దశదినకరమలో తల్లిదండ్రులు దుగ్గిరాల నగేష్ నాగమణి దంపతులు శుక్రవారం తన బిడ్డ మహేష్ జ్ఞాపకార్థం "హెల్మెట్లు" బహుకరించారు మహేష్ రోడ్డు ప్రమాదంలో తలకి బలమైన గాయమై ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి మరణించిన విషయం తెలిసిందే హెల్మెట్ లేని కారణంగా తన బిడ్డ మరణం చెందటాన్ని ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు తన ఒక్కకొడుకు అర్ధంతరంగా మరణించడం ఆ తల్లిదండ్రులకు కుదిపేసింది ఆలోచనకు దారితీసింది తన కొడుకు లాగా ఏ యువకుడు రోడ్డు ప్రమాదంలో "హెల్మెట్" లేకుండా ఆ కారణంగా చనిపోకూడదని గ్రామంలో తన కొడుకు స్నేహితులందరికీ 150



హెలిమెంట్లు పంచారు దుగ్గిరాల నగేష్ దంపతులు కూలి పనులకి పోతున్నప్పటికీ తమ దాచుకున్న డబ్బుల్లో నుంచే కొడుకు పేరు మీద హెల్మెట్లు పంచించారు నగేష్ దంపతులు చేసిన పనికి గ్రామస్తులు యువకులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ ఉప సర్పంచ్ సత్యానందం గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు మొగిలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేయాలి....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -300 మంది వాలంటీర్లకు 12 రోజుల పాటు ఆపదమిత్ర శిక్షణ

-ప్రమాదాల సమాచారం అందించేందుకు కలెక్టరేట్ లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్

-ఆపద మిత్రలు వారి పరిధిలో ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలి

-జిల్లా అధికారులు, ఆపద మిత్రలతో విపత్తుల నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):** విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేస్తే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చని, ఎప్పుడూ కూడా ఆలోచనతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా నగరం ఆపదలో చిక్కుకుందని, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పని చేయడంతో అతి తక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలో సాధారణ పరిస్థితులను పున:రుద్ధరించగలిగామని తెలిపారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని, వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామని అన్నారు. రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1077 కు అందిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి విపత్కర పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు నిర్వహణలో విధులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాల పట్ల ప్రజలలో ఉన్న నిర్లక్ష్యవైఖరి తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.



గతంలో అధికారులు హెచ్చరించి నప్పటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండటం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని, రాబోయే రోజులలో ఇటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు. ఆపద మిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలని అన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందస్తుగానే గుర్తిస్తున్నా మని, రిలీఫ్ సెంటర్ లలో బాత్రూం మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో రిలీఫ్ సెంటర్ ఎక్కడ ఉంటుందో ఆపద మిత్రలకు అవగాహన ఉండాలని అన్నారు. ప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడ్తారని, అదే విధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళిక బద్ధంగా చేయాలని, విపత్తు సమయంలో ప్రజలలో గాబరా తగ్గించాలని, ముందుగా వారితో పరిచయం ఉంటేనే ఇది సాధ్యమవు తుందని కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్రలు వారి మండలం పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు, పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్ లు, తెప్పలు అందుబాటులో పెట్టాలని అన్నారు. ఆపద మిత్రలకు శిక్షణ అందించిన ట్రైయినర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 3 బ్యాచ్ లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఆపద మిత్ర శిక్షణ క్రింద వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, వివిధ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ అందించామని తెలిపారు. 12 రోజుల్లో 300 మంది వాలంటీర్లకు 10 రోజుల పాటు తరగతి గదులలో, 2 రోజుల పాటు గ్రామానికి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువ ప్రభావం చెందుతాయి, వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలతో శిక్షణ అందించామని, అదే విధంగా గ్రామ మ్యాప్ తయారు చేశామని అన్నారు. విపత్తు సమయంలో ప్రమాదం జరిగే ప్రాంతాల వివరాలు ఆపద మిత్రలు తెలియ జేస్తే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉన్నందున రెస్క్యూ జరిగే ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.

అనంతరం ఆపద మిత్రలు 12 రోజులపాటు తమకు అందించిన శిక్షణ వివరాలు, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆపద మిత్రలకు కలెక్టర్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











## అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని రాయగూడెం గ్రామంలో శుక్రవారం నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బలిహరణ కార్యక్రమంలో యువకులు ఉత్సవాహంగా పాల్గొన్నారు. బొడ్రాయి ఊరేగింపు లో గ్రామంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆటా, పాటలతో సందడి తో వేదమంత్రోచరణ నడుమ ఊరేగింపు నిర్వహించారు. బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, తీగ రమణయ్య. వెన్నబోయిన శ్రీను, డేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య. తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంకు పెరిగిన కౌలు వేలం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూముల కౌలు వేలం పాటలో ఈ ఏడాది కౌలు పెరిగింది. సర్వే నెంబర్ 60, 62 లోని 3.29 ఎకరాల భూమి కి సంబంధించి శుక్రవారం దేవాలయంలో వేలం పాటు కౌలు నిర్వహించారు. కాగా గతేడాది రూ. 30 వేల కు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది నిర్వహించిన పాటలో రెట్టింపు పెరిగింది. రూ. 67 వేల కు కౌలు లో సాధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కాముని శ్రీకాంత్, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు. ఆలయ పూజారి శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు. నేడు రాజగోపాలస్వామి దేవాలయం భూమలు కౌలు వేలం మండల కేంద్రం లోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నటు ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తిగల రైతులు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.




# అంతా మా ఇష్టం .... మేం చెప్పిందే కరెక్ట్.....

**– 6 నెలల గర్భవతికి స్కానింగ్ చేసి, 9 నెలల గర్భవతి రిపోర్టులు అందించిన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాహకుల. – వారం తరువాత తప్పు తెలుసుకున్న ఆల్ఫా స్కానింగ్ నిర్వాహకులు.,– పేర్లు చూడకుండానే మందులు రాసిన వైద్యురాలు .– కడుపులో నొప్పితో మరో మారు పరీక్షలకు వచ్చిన గర్భిణి.,– ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంధువులు.**




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

సత్తుపల్లిలో ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలు కొందరు వైద్యులు గాల్లో కలుపుతుండగా, మరి కొందరు తప్పుడు రిపోర్టులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వివరాల్లోకెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన ఆరు నెలల గర్భిణీ పందూరి అనూష వైద్య పరీక్షల నిమిత్తం ఈ నెల 19న సత్తుపల్లి పట్టణంలోని లలితకుమారి హాస్పిటల్ కు వచ్చింది. పరీక్షించిన వైద్యురాలు,ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు రిఫర్ చేశారు. వైద్యురాలి సూచన మేరకు ఆల్ఫా స్కానింగ్ కు వెళ్లిన అనూషకు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు స్కానింగ్ నిర్వహించారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నా ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. 6 నెలల గర్భిణీకి స్కానింగ్ చేసిన సెంటర్ నిర్వాహకులు జ్యోతి అనే 9 నెలల గర్భిణీ రిపోర్టులను జత చేసి అందజేశారు. స్కానింగ్ రిపోర్టులతో వైద్యురాలు వద్దకు వెళ్ళిన అనూషకు సదరు వైద్యురాలు రిపోర్టులు పరిశీలించి మందులు రాశారు. అక్కడనుండి ఇంటికి వెళ్లిన అనంతరం మందులు వాడుతున్న క్రమంలో సదరు గర్భిణీకి కడుపులో నొప్పి రావడం మొదలైందని, ఈ క్రమంలో వారం అనంతరం స్కానింగ్ సెంటర్ నుండి ఫోన్ చేసి తమ రిపోర్టు ఒకటి మీ వద్ద ఉండిపోయిందని తెచ్చి ఇవ్వాలని తెలిపారని, అదేమిటని పరిశీలించగా అనూష కు బదులు జ్యోతి అనే గర్భిణీ రిపోర్టు ఉండటంతో అవ్వాక్కై వెంటనే సదరు వైద్యురాలు వద్దకు వచ్చి ప్రశ్నించగా తనకేమీ తెలియదని తాను పేర్లు చూడలేదని మీరు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను అడగాలని చెప్పడంతో, అక్కడికి చేరుకున్న గర్భిణీ, గర్భిణీ భర్త, కుటుంబ సభ్యులు ఇదేమిటని ప్రశ్నించగా దురుసుగా సమాధానం చెప్పారని, ఇది చిన్న తప్పే కదా ఎందుకు ఇంతలా అరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారని బంధువులు



వాపోయారు. తప్పుడు రిపోర్టు ఇవ్వడమే కాకుండా, తమపై వాగ్వివాదానికి దిగటం ఏమిటని తల్లి, బిడ్డకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని, ప్రశ్నించారు. వాదన జరుగుతున్న సమయంలో సదరు వైద్యురాలు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు ఫోన్ చేసి మాట్లాడడం పలు అనుమానాలకు తావిచ్చింది. తక్షణమే బంధువులు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకురాగా , విషయం తెలుసు కున్న రిపోర్టర్లు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను ప్రశ్నించగా పొరపాటు జరిగిందని, అది తప్పు కాదని, రిపోర్టులు మిస్ ప్లేస్ అయ్యాయని, కావాలంటే మరల స్కానింగ్ చేసి రిపోర్టు ఇస్తామన్నారు. ఈ సమయంలో మరల స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు గర్భిణీ కుటుంబీకులకు మధ్య చిన్న వాగ్వివాదం జరిగింది. అనంతరం స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు మరలా స్కానింగ్ చేసి రిపోర్టును పంపించగా పరీక్షించిన వైద్యురాలు 15 రోజులకు సరిపడా మందులు ఇచ్చి పంపడమే కాకుండా, మరోసారి మా ఆసుపత్రికి రావద్దని చెప్పారని గర్భిణీ భర్త పందూరి కిరణ్ తెలిపారు.

సత్తుపల్లి ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తీరుపై డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సీతారాములు వివరణ కోరగా రిపోర్టులు తనకు పంపితే ఎంక్వయిరీ చేస్తారని తెలిపారు. సత్తుపల్లిలో ఆసుపత్రి నిర్వహణ నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు పోతుండగా, రిపోర్టుల తారుమారుతో కూడా ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సత్తుపల్లిలోని ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## విత్తన దుకాణాల తనిఖీ




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలో ఉన్న విత్తన దుకాణాలను మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర, మండల వ్యవసాయ అధి కారి పసునూరి వినయ్ కుమార్, ఎస్సై పొదిలి వెంకన్న లు సం యుక్తంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. షాపులలో ఉన్న విత్తనాల స్టాకును, రసీదు పుస్తకాలను పరిశీలించి యజమాని లైసెన్సులను చూశారు. రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు షాపు యజమాని బాధ్యతగా ఉండాలని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు తక్కువ ధరకు విత్తనాలు వస్తాయని చెప్పి రైతులను మోసం చేస్తే అలాంటి వ్యక్తుల గురించి వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రైతు నిర్దేశించిన షాపులు వద్ద మాత్రమే విత్తనాలు విక్రయించి బిల్లును భద్రపరుచుకోవాలని సూచించారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక గువ్వల గూడెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా జనాబ్, ఖాసిం సాహెబ్ , జానిమియ ల నియామకం..

**–"నూతన కమిటీకి పలువురి శుభాకాంక్షలు..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, నిర్మితమైన రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో ఖమ్మం పాలేరు నియోజక వర్గం. నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఖాసిం సాహెబ్, జానిమియా ల నూతన కమిటీ నియామకం జరిగిందిలి. శు క్రవారం గువ్వలగూడెంలో ఆర్ పీ వీ సంస్థలో గౌరవ సలహా –రులుగా ఖాజామియా, చాంద్ మియా, దావూర్ అలీ, ఉపాధ్యక్షులుగా సో%శీ%ధు మియా, కోశాధికారిగా నసీమా, ఈసీ సభ్యులు నాగుల్ మీరా, జానీమియా, షేక్ అక్బర్, లు నితితులయ్యారు..నూతనంగా నియమితులైన శ్రీని వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు...శుభాకాంక్షలు తెలిపిన వారిలోలి ఆర్. పి. వి. సంస్థ పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలి

**బోనకల్, సూర్య(మేజర్ న్యూస్):**



కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు లు సూచించారు. గ్రామ శాఖల నూతన కమిటీల ఎన్నికలలో భాగంగా శుక్రవారం బోనకల్ లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడి ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా తోటపల్లి స్వామి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష కార్యదర్శులుగా బానోతు జ్వాల, గుగులోతు వేణుగోపాల్ లు ఎన్నికయ్యారు. నేటి వరకు మండల వ్యాప్తంగా బోనకల్ రామాపురం, సీతానగరం, బ్రాహ్మణపల్లి, రావినూతల, జానకిపురం, మోటమర్రి, ముష్టికుంట్ల గ్రామ శాఖల కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీలు క్రమశిక్షణతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కమిటీ నిర్వాహకులు కోరారు. బోనకల్ గ్రామ శాఖ కమిటీ ఎన్నికల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, బీపీ నాయక్, మోదుగు సుధీర్ బాబు,ఎర్రం శెట్టి సుబ్బారావు, అంతోటి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, బండి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, పొమర్తి గంగాధర్, గాలి శ్రీను, యార్లగడ్డ శ్రీను, మోర్ల వంశీ, గంగుల గోపి, గంగుల శ్రీను, చక్రవర్తి, ఆళ్ల నాగరాజు, గాలి రాము, చందు, మహిళా నాయకులు రాయల ప్రభావతి, మంద రేఖ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రమ్మ సేవలు మరువలేనివి

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యంతో తమ్మారపు భద్రమ్మ ఉద్యమి ఒచారని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనం దరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తమ్మారపు భద్రయ్య సతీమణి తమ్మారపు భద్రమ్మ ఏడో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్తూపానికి మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, కుటుంబ సభ్యులు తమ్మారపు వేంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం, తమ్మారపు బిక్షాలు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలు పంపిణీ..



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలను వ్యవసాయ విస్తరణ అధికారి నాగ సాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగులు 30 కిలోల బస్తా ధర రూ. 4,275 కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందిస్తుందని తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ కృష్ణారావు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాళ్ల రాస్తున్న పాలకులు వారికి వంత కొడుతున్న ప్రభుత్వ అధికారులు

**– కూసుమంచి మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామంలో నిరుపేదలైన మాదిగలకు ఇవ్వకుండా ఆ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల వివక్షత**

**–అర్హులను అణగదొక్కి.. ఇందిరమ్మ ఇండ్లన్నీ కాంగ్రెసోళ్లకే..,–నిరుపేదలైన అర్హులను అణగదొక్కి కాంగ్రెసోళ్లకే ఇండ్లను మంజూరు**

**– ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దాదాపు ఆరుసార్లు సర్వేలు చేసీ చేసీ చివరకు తమ సొంత పార్టీ వారినే లబ్ధిదారులుగా నిర్ణయించింది.**

**–అర్హులను అణగదొక్కి.. ఇందిరమ్మ ఇండ్లన్నీ కాంగ్రెసోళ్లకే.. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేదలకు మొండి'చేయి',–కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందంటున్న ప్రజలు చేతులెత్తేసిన అధికారులు సర్వేలతోనే వీరి పని పూర్తి లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలదే తుది నిర్ణయం**

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 15 మంజూరు కాగా ఈ 15 ఇళ్లలో ఒక్క ఇల్లు కూడా అత్యంత నిరుపేదలైన మాదిగలకు ఇవ్వకుండా, వ్యవసాయ భూములు, ఇప్పటికే ఇండ్లు ఉన్నఇతర కులాల వారికి ఇవ్వటం అత్యంత దారుణమైన విషయమని ఈ యొక్క విషయము పై శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో నిరసన ప్రదర్శనతో పాటు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగినది యొక్క ధర్నాను ఉద్దేశించి..పగిడి కత్తుల ఈదయ్య మాదిగ రాష్ట్ర నాయకులు,చింతిరాల నాగభూషణం మాదిగ జిల్లా నాయకులు,పులిపాటి వెంకన్న మాదిగ జిల్లా నాయకులు,పగిడిపల్లి బాబు మాదిగ జిల్లా నాయకులు,గోవింద్ సురేష్ మాదిగ తిరుమల పాలెం మండల అధ్యక్షుడు వారు మాట్లాడుతూ పాలకులు ప్రజల సమక్షంలో మాట్లాడేటప్పుడు ఒక విధముగా మాట్లాడుతూ చెచ్చేటప్పుడు మరొక విధంగా చేస్తున్నారని యొక్క విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపినారు, ప్రజాస్వామ్యం స్ఫూర్తికి విరుద్ధములో భాగంగానే... నరసింహులగూడెం గ్రామంలో 15 ఇందిరమ్మ గృహాలు మంజూరు అయితే ఈ 15 ఇండ్లలో ఒక్క ఇల్లు కూడా గ్రామంలో నిరుపేదలైన మాదిగలకు ఇవ్వకుండా ఆ గ్రామంలో ఉన్న కాంగ్రెస్



పార్టీ నాయకులు కుల వివక్షత పాటించినరని తెలిపారు , యొక్క విషయములో స్థానిక మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వెంటనే జోక్యం చేసుకొని అన్యాయంనకు గురైన మాదిగలకు న్యాయం చేయాలని , వెంటనే ప్రభుత్వ అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని ఒక్కసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిరుపేదలైన, అర్హత కలిగి ఉన్న మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు,లేనియెడల మంత్రి గారి ఆఫీస్ ముందుగాని లేదా మండల కేంద్రమునగల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ముందుగానే త్వరలోనే రిలే నిరాహార దీక్షలకు చేపడుతామని హెచ్చరించిన ఈ యొక్క కార్యక్రమంలో నరసింహ గూడెం గ్రామానికి సంబంధించిన సుమారుగా 100 మంది మాదిగల పాల్గొన్నారు

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..

**– మత్స్యకార మహిళల**

**–నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్యకార మహిళలకు జరుగుతున్న 'విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప, రొయ్యల పచ్చడి తయారీ విధానము' అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం శుక్రవారం 2వ రోజు విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్, ఖమ్మం జిల్లాల (6 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కార మహిళలు హాజరైనారు. ఈ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ జాయింట్ డైరెక్టర్ పీ. ప్రకాష్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చైనా, అమెరికా మొదలగు ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో చేపలతో తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తులు చాలా తక్కువగా ఉత్పత్తి జరుగుతుందని, రాబోయే కాలంలో చేపల విలువ ఆధారిత ఉత్పత్తులకు మరింత డిమాండ్ ఉంటుందని తెలిపారు. కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మన మత్స్యకార మహిళలు ఈ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడంలో మరింత నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని తమతమ జీవితాల్లో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన టి. సునీల్ కుమార్ స్టేట్ కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్, చెన్నై తమిళనాడు, మాట్లాడుతూ..ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ చాలా అరుదుగా ఉంటాయని తెలుపుతూ మీలాంటి మత్స్యకార మహిళలు తూచా తప్పకుండా ఈ ప్రోగ్రామ్స్ ను సద్వినియోగపరుచుకొని, కొంతమంది ఒక గ్రూప్ గా ఏర్పడి చేపల పచ్చళ్ళు, రొయ్యల పచ్చళ్ళు ఇతర విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి వేరే రాష్ట్రాలకు, వేరే దేశాలకు ఒక బ్రాండ్ గా అమ్మేలా తయారు కావాలని ఆకాంక్షించారు. సీహెచ్. పూర్ణ చందర్ ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, జనగామ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ మాట్లాడుతూ..విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప, రొయ్యల పచ్చడి తయారీ విధానము అను అంశంపై జరుగుతున్న ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మన తెలంగాణ రాష్ట్ర మత్స్యకార మహిళలకు అందించటానికి మా శాస్త్రవేత్తలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా నైపుణ్యం గల శాస్త్రవేత్తలను, మంచి నైపుణ్యం ఉన్న ప్రొఫెషనల్ వ్యక్తులను పిలిపించి ఒక ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ను తయారుచేసి మీకు ఈ శిక్షణను అందించడం జరుగుతోంది కావున మీరందరూ తూచా తప్పకుండా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరో అతిథి ఎన్.లావణ్య మాట్లాడుతూ..చేపలు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత కరివేపాకు – చేపల కారపు పొడి, పల్లీల – చేపల కారపు పొడి, చేపల పకోడీ, చేపల సూపు మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వ హస్తాలతో తయారు చేయించి చూపారు.



## తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి -బత్తుల సోమయ్య



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం మే 30 తారీఖు నాడు ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి గారికి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అద్వైరంలో 150 మంది ఉద్యమకారులు మెమోరాండం ఇవ్వడం జరిగింద. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ, పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. ఉద్యమకారుల సమస్యలను మెమోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు. ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నామని, కే.సి.ఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు. మీరూ ఆ బాటలోనే నడవద్దని, తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ , ఎస్ కే ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షులు అంబల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం, జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్, తేలూరి వెంకటేశ్వర్లు, తునుగుపాటి చారి, ఎస్కే ఆఫ్జల్, జూని అశోక్ సింగ్, ఉల్లోజు వెంకన్న, ఉల్లంగి పద్మ, కుక్క సత్యం, బొల్లి కొండ పాపయ్య, ఒత్య రాజేష్ నాయక్, బోయినపల్లి రామాంజనేయులు, కుర్రి ముత్తయ్య ,వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, ఎల్లు రామస్వామి, జంపని అంజయ్య, కాలింగ్ గురవయ్య, కల్వకుంట్ల లత, తుడుం వీరబాబు, కూరపాటి కృష్ణమూర్తి, తాప్సీ లింగయ్య, గార్ల శేఖర్, గజ్జల ఎల్లయ్య, బండి వెంకన్న, చెరుకూరి శ్రీలక్ష్మి, పెద్దపాక విజయ్, పుల్లూరి చంద్రకళ, జొన్నాద సింధు, బత్తుల సుమతి, గుడ్ల సావిత్రి, సీతారత్నం ,అరుణ, తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.